

# నవభూమి

జిల్లా అనుబంధం

16 అక్టోబర్,2024 బుధవారం పేజిలు:6

www.epaper.navabhoomi.in


## అంగన్వాడి కేంద్రం, పంచాయతీ కార్యాలయాన్ని

# ప్రారంభించిన మంత్రి పొంగులేటి





**కొత్తగూడెం అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి:** బూర్గంపాడు మండలం తాళ్లగుమ్మూరు లో అంగన్వాడి కేంద్రం, పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. రూ.12 లక్షల ఐటీసీ నిధులతో నిర్మించిన అంగన్వాడీ, 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కాంగ్రెస్ టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, సిడిపిఓ రేవతి తదితరులు పాల్గొన్నారు.

# లారీ బైక్ ఢీ: ఇద్దరి మృతి



**చర్ల అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చర్ల నుంచి వెంకటాపురం సుబ్బంపేట లో ఇసుక లారీ డీ కోట్టడంతో స్పాట్లో ఇద్దరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి తీవ్ర విషయంగా ఉంది. చర్ల కు చెందిన ముగ్గురు యువకులు రేవంత్, మురళి, పాషాలు ద్విచక్ర వాహనంపై సుబ్బంపేట నుంచి చర్ల వైపుకు వస్తుండగా వేగంగా దూసుకొస్తున్న ఇసుక లారీ అదుపు తప్పి ఏదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం పైకి దూసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. ఇద్దరు యువకులు లారీ ముందు టైర్ క్రింద పడి రేవంత్, మురళి మృతి చెందాగా, పాషా పరిస్థితి విషమంగా ఉంది. మృతిదేహాలను చర్ల కు తరలించగా, క్షతగాత్రున్ని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీంతో చర్ల గ్రామంలో

### ◆ ఒకరి పరిస్థితి విషమం

విషాదఛాయలు అలుముకున్నాయి. యువకులు చర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. తల్లిదండ్రులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు



## మానసిక ఒత్తిడికి గురికావద్దు

# సమస్య చెప్పండి

- ప్రతి గురువారం పోలీసు కోసం దర్బార్
- మీకు నేనున్నా జిల్లా పోలీసులకు ఎస్పీ రోహిత్ రాజు భరోసా




**కొత్తగూడెం అక్టోబర్ 15 నవభూమి ప్రతినిది,:** ప్రాణం చాలా విలువైంది, ఏ సమస్య అయినా కుటుంబం కంటే చిన్నదే, కుటుంబం ముఖ్యం, సమస్యలకు బెదర వద్దు మీకూ తోడు నేనుంటా సమస్య ఏది ఉన్నా నాకు చెప్పండి అంటూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీసు సిబ్బందికి భరోసా ఇచ్చారు. మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కాన్ఫరెన్స్ ద్వారా హితవు పలికారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది చిన్న చిన్న కారణాలు, సమస్యలతో మానసిక ఒత్తిడికి గురికావద్దని, తమకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇటీవల జిల్లాలో జరిగిన సంఘటనలు తనను ఎంతో బాదించాయని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. క్షణికావేశానికి లోనయ్యి తమ కుటుంబాల గురించి కూడా ఆలోచించకుండా ప్రాణాలు తీసుకోవడం చాలా బాధాకరమన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. తమకు కేటాయించిన విధులను నిజాయితీతో సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తులు, వరదల సమయంలో విధులు, మావోయిస్టుల కార్యకలాపాలను అరికట్టడం, గంజాయి అక్రమ రవాణాను నివారించడం లాంటి విధులను



సమర్థవంతంగా నిర్వహించడంలో జిల్లా పోలీసులకు మంచి పేరు ఉందని గుర్తుచేశారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ, మంచి నడవడికతో ప్రజలకు సేవలు అందిస్తూ బాధ్యతగల పోలీస్ అధికారిగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. అనంతరం కాన్ఫరెన్స్ ద్వారా కొంతమంది తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి తెలిపారు. వాటి పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తామని ఎస్పీ భరోసా కల్పించారు.

## హమాలీ కార్మికులను స్థానికులకు కేటాయించాలి



**చింతకాని, నవభూమి, అక్టోబర్ 15 :** పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ ఎగుమతులు, దిగుమతుల కోసం స్థానిక హమాలీల మాత్రమే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి గోవిందరావు అన్నారు. మంగళవారం రామకృష్ణాపురంలోని తన నివాసంలో వివిధ కార్మిక సంఘాల నుండి ఏఐటియుసి సంఘంలో చేరేందుకు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్లో త్వరలో నిర్మించనున్న రైల్వే గోడౌన్లో  పందిళ్ళపల్లి, రామకృష్ణాపురం, గాంధీనగర్, అనంతసాగర్, లచ్చగూడెం గ్రామాలకు చెందిన హమాలి కార్మికులకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రైల్వే గోడౌన్ నిర్మాణానికి సమీప గ్రామ భూములు కోల్పోయిన  నేపథ్యంలో స్థానిక హమాలీలకు జీవనోపాధి కల్పించాలన్నారు. తమకే అవకాశం కల్పించాలని స్థానిక  హమాలి కార్మికులు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో స్థానికేతర్లకు కాకుండా స్థానికులకు అవకాశం కల్పించేందుకు ఉద్యమిస్తామన్నారు. డిప్యూటీ సీఎం రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ  మాత్యులు మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి స్థానిక హమాలీలకు అవకాశం దక్కేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూము కోటేశ్వరరావు, గాదే రామారావు, ఓర్చు వీరభద్రం, వంగూరు రమేష్, కొప్పుల గోవిందరావు, లింగం రాంబాబు, సింగారపు రవి, తూము అంజయ్య  మిరియాల నరసింహారావు, కన్నెబోయిన సీతారామయ్య,  ఉసికల లక్ష్మీనారాయణ, పోతురాజు శ్రీను, పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ సమీప గ్రామాలకు చెందిన హమాలీలు పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి

### పోలీస్ కమిషనర్

**ఖమ్మం నవభూమి అక్టోబర్ 15:** ఖమ్మం జిల్లాలో బాణసంచా దుకాణాలు పెట్టుకోదలచిన వ్యాపారులు అక్టోబర్ 25 తేది సాయంత్రం లోపు పోలీస్ కమిషనర్ కార్యాలయానికి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని, అనుమతి పొందాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ, నగర పాలక శాఖ, అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.  బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు, టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ధరఖాస్తుతో పాటు  %ూజు%-5 ఫామ్, సెల్ఫ్ అఫిడవిట్ , చలానా రిసీప్ట్,. ఆధార్ కార్డ్ , ఫోటో జతపరచి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అందజేయాలి.అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## పాత పద్ధతిలోనే కౌన్సిలింగ్

**ఖమ్మం-నవభూమి :** ఖమ్మం జిల్లాలో డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన 520 మంది టీచర్లకు పోస్టింగ్‌లు ఇచ్చే ప్రక్రియ మంగళవారం జరుగనున్నది. అయితే అభ్యర్థులకు నిర్వహించే కౌన్సిలింగ్‌లో పాత విధానాన్ని అమలుపరుస్తున్నారు. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా తీసుకొచ్చిన 'వెబ్ కౌన్సిలింగ్' విధానాన్ని పక్కనబెట్టి, గతంలో ఎన్నోసార్లు గందరగోళంగా మారిన పాత ప్రక్రియను తీసుకొచ్చారు. గత ప్రభుత్వం వేల మంది ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతుల ప్రక్రియను ఎలాంటి ఆరోపణలకు ఆస్కారం లేకుండా వెబ్ కౌన్సిలింగ్ పద్ధతిలోనే పూర్తిచేసింది. పద్ధతిలో కౌన్సిలింగ్ చేసేందుకు సిద్ధమవ్వడంతో పలు అనుమానాలకు దారితీస్తోంది..

# ఖమ్మం నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- నిపుణుల కమిటీ సూచనల ప్రకారం రిటైనింగ్ వాల్ డిజైన్
- పేదలకు పునరావాసం కల్పించిన తర్వాత ఆక్రమణల తొలగింపు
- స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం నవభూమి బ్యూరో, అక్టోబర్15 :** రాష్ట్రంలోని ఇతర నగరాలకు, పట్టణాలకు మన ఖమ్మం నగరం ఆదర్శంగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ సారథి నగర్ లో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన స్మార్ట్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,  సెప్టెంబర్ నెలలో అకస్మాత్తుగా భారీ వరదలు వచ్చినప్పటికీ ప్రాణ నష్టం అధికంగా జరగకుండా ప్రజలలో ఉంటూ సేవలు అందించిన ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మున్నేరు వరద, చెరువుల నుంచి వచ్చే వరద పట్టణాన్ని ముంచే పరిస్థితి మరోసారి రాకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి, వరద ఎటు నుంచి వచ్చి ఎలా వెళ్లాలో డిజైన్ చేసేందుకు నిపుణుల కమిటీని నియమించమని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని, భవిష్యత్తులో ఎటువంటి తప్పులు జరగకుండా పకడ్బందీగా వరద నివారణ చర్యలు ప్రభుత్వం చేపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం నిర్మించే మురుగునీటి కాలువల డిజైన్ సైతం పక్కాగా ఉండాలని, మురికి కాలువ నిర్మాణం చివరి వరకు వెళ్లే విధంగా చూడాలని, వీటి నిర్మాణం వల్ల భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రావద్దని మంత్రి ఇంజనీర్లకు సూచించారు. నాలాలు, నీటి ప్రవాహాలలో ఉన్న ఆక్రమణలను తొలగించే సమయంలో మానవతా దృక్పథంతో ఉండాలని మంత్రి తెలిపారు. ఆక్రమణలలో ఉన్న పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు మరో చోట అందించి, వారిని తరలించిన తర్వాత ఆక్రమణలను తొలగించాలని మంత్రి తెలిపారు. ఆక్రమణలు తొలగించిన తర్వాతనే నిర్మాణ పనులు ప్రారంభించాలని, ఆయా డివిజన్ల లో కార్పొరేటర్లు పేద ప్రజలతో చర్చించి వారికి మెరుగైన పునరావాసం కల్పించి, వచ్చే వర్షాకాలం నాటికి కాలువ నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చూడాలని మంత్రి అన్నారు. ఖమ్మంలో వరద నివారణ చర్యలకు ప్రభుత్వం వందల కోట్లు ఖర్చు చేస్తుందని, వీటిని సరిగ్గా వినియోగించుకోవాలని, మురికి కాలువ నిర్మాణాలు నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన మురికి కాలువల నిర్మాణాలు పనులు పూర్తి చేసుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందని ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు సహకరించాలని మంత్రి కోరారు. నగరంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని, చెత్తను కాల్వలో వేయవద్దని మంత్రి ప్రజలకు సూచించారు. ఖమ్మం పట్టణానికి అవసరమైన నిధులు ముఖ్యమంత్రిని అడిగి తీసుకొని వస్తానని, నగరాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ఖమ్మంగా తీర్చిదిద్దాలని, ఖమ్మం నగరంలో మంచి చదువు, వైద్యం, రోడ్లు అందుబాటులోకి రావాలని, ప్రజలంతా ఎటువంటి భేదాలు లేకుండా ఐక్యమత్యంతో ఉండాలని, రాష్ట్రంలోని ఇతర నగరాలకు ఖమ్మం ఆదర్శంగా నిలవాలని, ఇందుకు మనమంతా కృషి చేయాలని మంత్రి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### సిఎంకప్ క్రీడా జ్యోతికి

# స్వాగతం పలికిన అధికారులు

**జూలూరుపాడు,అక్టోబర్ 15 (నవభూమి ప్రతినిధి) :**గ్రామస్థాయి నుంచి ప్రపంచ స్థాయికి క్రీడాకారులను అందించే ఉద్దేశంతో ఉత్సాహ వంతులైన క్రీడాకారులను ఎంపిక చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చే నెలలో సీఎం కప్ 2024 పేరుతో గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించాలని నిర్ణయించారు.అందుకు క్రీడాకారులను చైతన్య పరచడానికి తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనరెడ్డి ఆధ్వర్యంలో అక్టోబర్ మూడవ తారీకున రాజధానిలో క్రీడా జ్యోతి కి పచ్చ జెండా ఊపారు.క్రీడా జ్యోతి రాష్ట్ర వ్యాపిత పర్యటనలో భాగంగా మంగళ వారం మండల కేంద్రానికి చేరుకుంది.మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి ఆధ్వర్యంలో పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తో కలిసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువకులు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో తాళ్లూరి రవి మాట్లాడుతూ తెలంగాణలో క్రీడలు మరియు క్రీడా కార్యకలాపాలను ప్రోత్సహించడానికి ఈ ర్యాలీని స్ఫూర్తిగా తీసుకొని మండలంలోని యువకులు రాబోయే సీఎం కప్ 2024 నందు ఉత్సాహంగా పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సి ఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ క్రీడలు యువత శారీరక దృఢత్వం తో పాటు మంచి ఆరోగ్యం సిద్ధించి,మానసిక ఉల్లాసం కలిగి చెడు వ్యసనాలకు బానిస కాకుండా చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తప్పెట లక్ష్మీ నరసయ్య,హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య,కానిస్టేబుల్ వెంకట్,సురేష్, వెంగన్న పాలెం గ్రామ కార్యదర్శి లక్ష్మి నారాయణ, స్పోర్ట్స్అథారిటీ ఇన్చార్జ్ అడ్మినిస్ట్రేటర్ గోకుల్,నోడల్ అధికారి రతన్ కుమార్,స్పోర్ట్స్ అథారిటీ జిల్లా కోచ్ ఎండి గౌస్ యువకులు వేల్పుల నరసింహా రావు, పోతురాజు నాగరాజు,కోట కుమార్ బాబు,బుడిపూడి ప్రభాకర్, తంబర్ల నరసింహా రావు,వేల్పుల సన్నీ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందటమే నాబార్డు లక్ష్యం: ఇమడపాక వెంకన్న







**తిరుమలాయపాలెం నవభూమి అక్టోబర్ 15 :**ఆకాశంలో సగం. అభివృద్ధిలో సగం అని కాగితాలకే పరిమితం చేస్తున్న మహిళలపై యక్ష చూపుతున్న ఈ సమాజంలో వివక్ష గురికాకూడదని సాయి స్వచ్ఛంద సంస్థ నాబార్డ్ ఆధ్వర్యంలో ఈరోజు బచ్చోడు గ్రామంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లక్ష్యంగా ఎంచుకొని ఈరోజు కుట్టు మిషన్లు. మగ్గం నేత. ఎంబ్రాయిడరీ తదితర కంప్యూటర్ వర్క్ లతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాబార్డు సాయి స్వచ్ఛ సంస్థ సీఈవో ఇమడపాక వెంకన్న అన్నారు. 30 మంది మహిళలకు శిక్షణ శిబిరాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభం చేస్తూ పాలకులు, మహిళలపై చూపుతున్న అన్చివేతను అరికట్టాలని మహిళలను చైతన్యపరిచి గ్రూపులుగా ఏర్పాటు చేసి నాబార్డు ద్వారా ఆర్థిక సహకారం అందించి స్వయం శక్తితో అభివృద్ధి చెందాలని ఆ ఉద్దేశంతోటే ఈరోజు బచ్చోడు గ్రామంలో ట్రైనింగ్ సెంటర్ ని ఏర్పాటు చేయడం జరిగిందని వెంకన్న అన్నారు. బచ్చోడు గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటమే మా లక్ష్యమని మహిళలకు సూచనలు ఇచ్చారు. చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న యువతలకు నిరుద్యోగ సమస్యకు ఇదొక వేదికగా కానుందని వెంకన్న అన్నారు. పట్టుదలతోటి అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధి చెంది ఆదర్శంగా నిలవాలని ఆ ఉద్దేశంతోటే వారికి యూనిట్లు వారీగా శిక్షణ ప్రారంభం చేసినారని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చోడు రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ మోటాపోతుల శ్రీనివాస్ రావు, నాబార్డ్ మాజీ చైర్మన్ తిమ్మిడి హనుమంతరావు, బోర్డ్ ఆఫ్డైరెక్టర్ వేములపల్లి రామయ్య, సైదులు, సీఈఓ శిరీష, పులి పలుకుల వెంకటమ్మ, తిమ్మిడి సైదమ్మ, అంగిరేకుల నాగమణి, దీకొండ రమ, గొర్రెపాటి రేణుక, బుర్ర విజయ, అంగిరేకుల మల్లేశ్వరి, పల్లె వెంకటమ్మ, కారుపాటి దుర్గ, తిమ్మిడి అశ్విని, తోట శశికళ, అంగిరేకుల వీరభద్ర. గుణగంటి సుజాత, సుంకరి ప్రమీల, నందిపాటి రేణుక, సీఈఓ నరేష్ తదితరులు

## కారేపల్లిలో సీసీఐ కొనుగోలు కేంద్రం

**కారేపల్లి,నవభూమి,అక్టోబర్15 :**కారేపల్లిలో సీసీఐ పత్తి కోనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి కారేపల్లిలోని శ్రీలక్ష్మి ప్రియ కొటక్ జిన్నింగ్ మిల్లును ఇల్లందు మార్కెటింగ్ అధికారులు పరిశీలించి కేంద్రం ఏర్పాటు సన్నవహాలు చేశారు. ఈ సీసీఐ కేంద్రం ద్వారా పత్తి మద్దతు పింజ పొడగు రకం ధర రూ.7521-00, సాధారణ రకం పింజ రకం రూ.7121-00కి కొనుగోలు చేయనున్నట్లు మార్కెటింగ్ కార్యదర్శి నరేష్ తెలిపారు. కేంద్రాన్ని త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు

### జూలూరుపాడుకు రైల్వే సేవలు

# అందుబాటులోకి తేవాలి: గోపగాని

- పాపకొల్లు చీమలపాడు రహదారి అభివృద్ధి చేస్తే గిరిజన ప్రాంతాలలో రవాణా మెరుగు
- తెలంగాణ జన సమితి పార్టీ సభ్యత్వ నమోదుకు విస్తృత ప్రచారం
- టీజేయస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర్ రావు

**జూలూరుపాడు,అక్టోబర్ 15 (నవభూమి ప్రతినిధి) :**గిరిజన ప్రాంతాలైన జూలూరుపాడు మండలం లోని పాపకొల్లు గ్రామం నుంచి కారేపల్లి మండలం చీమలపాడు గ్రామాలను కలుపుతూ కేవలం పన్నెండు కిలోమీటర్లు బిటి రోడ్డును నిర్మిస్తేచీమలపాడు రైల్వే స్టేషన్ నుంచి పాపకొల్లు ద్వారా జూలురుపాడు మండల కేంద్రానికి రైల్వే సేవలు అందుబాటు లోకి వస్తాయని తద్వారా



ప్రజలకు సమయము,డబ్బు ఆదా అవుతుందని ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కారులు, తెలంగాణ జన సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ గోపగాని శంకర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో గోపగాని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపగాని శంకర్ రావు మాట్లాడుతూ గతంలో నైజాం పరిపాలనా కాలంలో జూలురుపాడు ప్రాంతం ఇల్లందు తాలూకా లో వుందని ఆ రోజులలో ప్రజలు రెవెన్యూ,అభివృద్ధి పనుల కోసం ఇల్లందు వెళ్ళటానికి పాపకొల్లు మీదుగా రహదారి సౌకర్యం వుండేదని అన్నారు. అంతకంటే ముందు ఓరుగల్లు కేంద్రం గా పరిపాలన సాగించిన కాకతీయులు వరంగల్,బయ్యారం,పాప కొల్లు మీదుగా ప్రయాణం కొనసాగించే వారని చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. కాలక్రమంలో మరుగున పడిన రహదారి అభివృద్ధి కోసం రెండు దశాబ్దాలుగా చీమలపాడు,పాపకొల్లు గ్రామాల మధ్య రహదారిని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. కేసుపల్లి పాపకొల్లు రహదారి మాదిరిగా పాపకొల్లు చీమలపాడు రహదారి అభివృద్ధి చేస్తే గిరిజన ప్రాంతాల్లో రవాణా మెరుగు పడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడిగా జిల్లా స్థితి గతులు తెలిసిన వాడిగా గిరిజన గ్రామాల లో మెరుగైన రహదారులు నిర్మించాలని కేంద్ర అటవీ,పర్యావరణ శాఖ మంత్రి, భద్రాచలం ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్లినట్టు గోపగాని తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కాకతీయుల కాలంలో నిర్మించిన పోలారం చెరువును పునర్నిర్మాణం చేయడం ద్వారా ఎలకలోడ్డు,రాంపురం,గుండ్లరేవు,అన్నారుపాడు,బేతాళపాడు, కరివారిగూడెం ప్రాంత రైతులకు సాగునీరు అందుతుందని చెప్పారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన పథకం తో మహబూబ బాద్ జిల్లా, భద్రాద్రి జిల్లాలోని ఇల్లందు, పినపాక,కొత్తగూడెం,నియోజక వర్గాలకు, వైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు మండల రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు సాగునీరు అందించడంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని గోపగాని ప్రభుత్వాన్ని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకుడు,తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలోని టిజెఎస్ పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టినట్లు గోపగాని శంకర్ రావు వెల్లడించారు. సభ్యత్వ నమోదు అనంతరం త్వరలో ముఖ్య నాయకులతో ఖమ్మం నగరంలో టీజేఎస్ ప్లీనరీ జరుపబోతున్నమన్నారు. తెలంగాణ జన సమితి పార్టీని బలోపేతానికి మండలంలోని జూలూరుపాడు,కాకర్ల,అనంతారం,పడమట నర్సాపురం గ్రామాల్లో విస్తృతంగా ప్రచార నిర్వహించినట్లు గోపగాని శంకర్ రావు వెల్లడించారు.

## కళ్లోజిని పరామర్శించిన టియూడబ్ల్యూజే (143) ఖమ్మం జిల్లా అధ్యక్షులు

### ఆకుతోట ఆదినారాయణ, రాష్ట్ర నాయకులు బొల్లం శ్రీనివాస్

**కొత్తగూడెం అక్టోబర్ 15 నవభూమి ప్రతినిది,:** టియూడబ్ల్యూజే టిజేఎఫ్ హెచ్-143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కళ్లోజి శ్రీనివాస్ తల్లి కళ్లోజి జయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మరణ వార్త తెలుసుకున్న యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మిదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రాపురం గ్రామంలోని కళ్లోజి శ్రీనివాస్ నివాసంలో జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు ఖమ్మం జిల్లా సాక్షి బ్యూరో బొల్లం శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫీ, టెంజు అధ్యక్షులు వట్టికొండ రవి, హెచ్ఎంటీవీ కృష్ణంరాజు, మన తెలంగాణ స్టాఫర్ క్రాంతి కుమార్, దిశ శివ శంకర్, సాక్షి సంపత్, సూర్య సీమకుర్తి రామకృష్ణ, వార్త సురేష్, భద్రాద్రి న్యూస్ సైదులు, ప్రజాజ్యోతి అశోక్, కెరటం శ్యామ్, జనం సాక్షి పురుషోత్తం, చింతల చిరంజీవి, అఫ్జల్ పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**భద్రాచలం-నవభూమి :**అర్హులైన నిరుపేద గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ఐటీడీఏ లక్ష్యమని భద్రాచలం ఐటీడీఏ ఏపీవో(జనరల్) డేవిడ్‌రాజ్ అన్నారు. భద్రాచలం ఐటీడీఏలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ గ్రామాల వచ్చిన గిరిజనుల నుంచి ఏపీవో అర్జీలు స్వీకరించారు. వాటిని ఆయా శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం పంపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాలు, పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి రుణాలు,

## పాల్వంచలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు మృతి

**పాల్వంచ అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని ఇందిరా నగర్ కాలనీ కి సమీపంలో గల భద్రాచలం ప్రధాన రహదారి పై మంగళవారం సాయంత్రం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు మృతి చెందారు. బూర్గంపహాడ్ మండల పరిధి లోని బుడ్డగూడెం కు చెందిన సొడే నరేష్ (35) సొడే రవి ఈ ఇరువురు వ్యక్తులు



మద్యం మత్తు లో ద్విచక్ర వాహనం పై పాల్వంచ వైపు వస్తూ, ఇందిరా కాలనీ వద్ద గల డివైడర్ ను బలంగా ఢీ కొన్నారు. దీంతో ఇద్దరిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయలైయ్యాయి. విషయం తెలుసు కున్న రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడ్ని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. చికిత్స పొందుతూ అతను కూడా మృతి చెందాడు. ఇది ఇలా ఉండగా ఈ సంఘటన జరిగిన ఓ గంట వ్యవధి లోనే అదే రోడ్డు పై కొద్ది దూరం లో ఆర్ టి సి బస్ ఢీ కొని మండల పరిధి లోని లక్ష్మీదేవి పల్లి ప్రాంతానికి చెందిన నాగరాజు (55) అక్కడికక్కడే మృతి చెందాడు. రూరల్ పోలీసులు కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సిఉంది.



## నేడు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో

### దయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించనున్న ఎమ్మెల్యే కూనంనేని





**పాల్వంచ అక్టోబర్ 15 నవభూమి ప్రతినిది ,:** పట్టణ పరిధి లోగల ప్రభుత్వ ఆసుపత్రి లో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ ను స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించనున్నట్లు పాల్వంచ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) లో బుధవారం కిడ్నీ రోగుల సౌకర్యం కోసం నూతనంగా ఈ డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. డయాలసిస్ సెంటర్ నియోజకవర్గ పరిధిలో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే ఉండడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే కూనంనేని దృష్టికి రాగ, దీనిపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి, పాల్వంచ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పాల్వంచలో డయాలసిస్ సెంటర్ ప్రారంభంతో అనేక రోజులుగా డయాలసిస్ కోసం కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలకు వెళ్లే రోగుల బాధలు తీరనున్నాయి.

## క్రీడా ప్రాంగణాల్లో వసతులు ఏర్పాటు చేయాలి

### క్రీడాశాఖ చైర్మన్ శివసేనారెడ్డిని సన్మానించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ అక్టోబర్ 15 నవభూమి ప్రతినిది ,:** క్రీడా ప్రాంగణాల్లో అన్నీ విధాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు క్రీడా శాఖల చైర్మన్ ను కోరారు. తెలంగాణా రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటి చైర్మన్ కె శివసేనారెడ్డి కొత్తగూడెం నియోజకవర్గం పర్యటన సందర్భంగా సిఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీలో చైర్మన్, అధికారులతో పాటు కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్వంచ మున్సిపాలిటీ పరిధి లోని శ్రీనివాస కాలనీ వద్ద గల క్రీడా ప్రాంగణం ను క్రీడా చైర్మన్ సందర్శించారు. టెన్నిస్ కోర్టును, ఆర్చరీ కోర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచలో స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం, వాకింగ్ ట్రాక్, 400 మీటర్ రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరారు యువతను క్రీడల వైపు మళ్ళించేలా ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎం పరంధామరెడ్డి, వై వెంకటేశ్వర్లు, జి యుగంధర్ రెడ్డి, చీకటి కార్తిక్, కబీర్, అన్నం వెంకటేశ్వర్లు, కె మహిధర్, కొండం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాకు చేరిన సీఎం కప్ క్రీడాజ్యోతి

- ◆ క్రీడా తెలంగాణగా తీర్చిదిద్దటమే సీఎం కప్ ఉద్దేశం
- ◆ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి








**కొత్తగూడెం అక్టోబర్ 15 నవభూమి ప్రతినిది,:** విద్యార్థులు, యువత దృష్టిని క్రీడల వైపు మళ్లించి క్రీడా తెలంగాణగా తీర్చిదిద్దటమే ఈ సీఎం కప్ ముఖ్య ఉద్దేశం అని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ మంగళవారం జిల్లాకు చేరుకుంది. ఈ క్రీడాజ్యోతి ర్యాలీకి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లు చలమల శ్రీనివాసరావు మెమోరియల్ పార్కు వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం జెండా డా ఊపి టార్చ్ రిలే ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో క్రీడాకారులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్న ఇండోర్ స్టేడియం పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్పోర్ట్స్ అథారిటీ కి సంబంధించి అనువైన స్థలాన్ని సూచిస్తే క్రీడాకారులకు అన్ని సౌకర్యాలతో క్రీడా మైదానం రూపొందించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సీఎం కప్ ద్వారా ఎంతో మంది మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తారన్నారు. ఈ సీఎం కప్ అనంతరం సుమారు 500 మంది క్రీడాకారులు బయటకు వస్తారని, వారందరికీ అకాడమీలో శిక్షణ ఇచ్చి రాబోయే కాలంలో ఒలంపిక్స్ క్రీడలలో పతకాలు సాధించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికోరికన్నారు. లిజిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్భుత అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. మన జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో రాణించే



విధంగా క్రీడాకారులు తయారు కావాలని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో మన రాష్ట్రానికి, మన జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. జిల్లాలో ఏ మూల చూసిన మంచి అథ్లెటిక్స్ ఉన్నారు అని అన్నారు. ఒకవైపు ఇల్లందు మరియు భద్రాచలం పవర్ లిఫ్టింగ్ కు హబ్ లా ఉన్నాయన్నారు. మన జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో కూడా మంచి రోడ్లు ఉన్నాయని జిల్లాలోని విద్యార్థులు మరియు యువత సైక్లింగ్ పై కూడా దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా ఫుట్బాల్, వాలీబాల్, హాకీ తదితర క్రీడల్లో ఇంకా ఎక్కువ ప్రావీణ్యం సంపాదించాలన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచనలతో రాష్ట్రాన్ని క్రీడా తెలంగాణగా మార్చేందుకు యువతను క్రీడ రంగం వైపు మళ్లించేందుకు, పాఠశాలలో వ్యాయామ విద్యను ఒక ప్రణాళిక బద్ధంగా తీసుకువెళ్తూ గ్రామీణ క్రీడలను వెలికి తీసే విధంగా సీఎం కప్ ను రూపొందించారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంటేనే క్రీడాకారుల జిల్లా అని, దేశంలో అత్యధికంగా క్రీడాకారులు ఈ ప్రాంతం నుండి ఉన్నారని తెలిపారు. జిల్లాను క్రీడారంగంలో ముందుకు తీసుకువెళ్లే బాధ్యత ఒక క్రీడా ఉపాధ్యాయుడిగా తన మీద ఉందని తెలిపారు. ఈ ర్యాలీలో కొత్తగూడెం డి.ఎస్.పి రెహమాన్, క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఒరిస్సా నుండి రవాణా అవుతున్న గంజాయి పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు



**కొత్తగూడెం (భద్రాచలం) అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి:** ఒడిస్సా లోని కలిమెల నుండి భద్రాచలం మీదుగా హైదరాబాద్ కు తరలిస్తున్న 12.5 కేజీల గంజాయి భద్రాచలం ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు సిబ్బంది వాహన తనిఖీలో పట్టుకున్నారు. ఖమ్మం డిసి జనార్ధన్ రెడ్డి, ఏసీ గణేష్, ఏఈ ఎస్ తిరుపతి ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. ప్రదీప్ సర్కార్, కుర్ర ఇంద్ర లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఒక సెల్ ఫోన్, యాక్టివా స్కూటీ ని స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలలో ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్స్ కరీం, బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, హనుమంతరావు, హరీష్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనన్నకు ఘన స్వాగతం పలికిన

### మొరంపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు వీరారెడ్డి

**బూర్గంపాడు అక్టోబర్ 15 నవభూమి :** బూర్గంపాడు మండలం మొరంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, శ్రీనన్న అభిమానులు చుట్టుపక్కన చెందిన గ్రామాల నుండి అభిమానులు తండోపతండవులుగా వచ్చి వారి సమస్యలను చెప్పి శాలువాతో సత్కరించి శ్రీను అన్నకు జేజేలు పలికారు. ఈ సందర్భంగా నగులూరి వీరారెడ్డి పొంగులేటి శీనన్నను ఘనంగా సత్కరించి పూలమాలను అందించారు. మూడు గంటల నుండి అభిమానులు కార్యకర్తలు పేదల పెన్నిధి శీనన్న రాక కోసం ఎదురు చూస్తూ ఓపికతో వచ్చే వరకు ఉండి స్వాగతం పలికిన గ్రామ అధ్యక్షుడు నగులూరి వీరారెడ్డి



# టియుసిఐలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధం

- ఐఎఫ్‌టియు విలీనం
- మోడీ లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడుదాం
- జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి

**ఇల్లెందు టౌన్ అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంస్థ ఐ ఎఫ్ టియు, టియుసిఐ లో విలీన సభ ఈనెల 20న హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని ఈ సభను కార్మిక వర్గం విజయవంతం చేయాలని మంగళవారం ఇల్లెందు చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న) భవనంలో పాయం వెంకన్న అధ్యక్షతన ఇల్లందు ఏరియా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి మోడీ అనేక దేశాల్లో పర్యటిస్తూ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నది. అదే సందర్భంలో దేశంలో కార్మికులు అనుభవిస్తున్న పాక్షిక చట్టాలను సైతం సవరించి యాజమాన్యాల కనుక మారుస్తున్నది బహుళ జాతి కంపెనీలకు సాగిలపడి మొక్కుతున్నది. కార్మికుల జీవితాలను చిద్రం చేస్తున్నది. ప్రధాన రంగాలైన ప్రభుత్వ రంగాలన్నింటినీ ప్రైవేటు వారికి అప్పజెప్పుతున్నది అందులో పని చేసే పర్మినెంట్ కార్మికులను తొలగిస్తున్నది. టిఆర్ఎస్ లను ఇచ్చి ఇంటికి పంపుతున్నది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లను పెంచుతున్నది రైల్వే, నావికా, ఎయిర్, రక్షణ బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి ఇలాంటి సంస్థలను తన మిత్రులకు అప్పనంగా ఇవ్వడం ప్రారంభించింది మొత్తంగా కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నది. దేశ జనాభాలో 45 కోట్ల కార్మికుల్లో కేవలం 6 కోట్లు మాత్రమే సంగటిత రంగంలో ఉన్నారు మిగతా 39 కోట్లకు పైగా ఉన్న



అసంఘటిత కార్మికులు కడు దరిద్రంలో జీవిస్తున్నారు కనీస వేతనాలు లేవు ఈఎస్ఐ ఈపీఎఫ్ గ్రాటివిటీ పెన్షన్లు లేవు సామాజిక భద్రత లేదు మొత్తంగా ట్రేడ్ యూనియన్ నిర్మాణమే లేకుండా గాలిలో దీపంలా అభద్రత జీవితాలు జీవిస్తున్నారు కార్మికుల భద్రతకై వచ్చిన బీమా చట్టం ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ ఈఎస్ఐ కార్మికులకు ఎలాంటి ధీమానివ్వడం లేదు భవిష్యత్తు లేని కార్మికులకు భవిష్యత్తు భద్రత చట్టం పీఎఫ్ వల్ల ఏం ఉపయోగం ఆలోచించాలి, దీనికి వ్యతిరేకంగా దేశంలో ఒక బలమైన విప్లవ కార్మిక సంఘంగా 14 రాష్ట్రాల్లో సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న టీయుసిఐ లో ఐ ఎఫ్ టి యు విలీనం చేసి కార్మిక వర్గం సమస్యల మీద బలమైన ఉద్యమాలు నిర్వహించాలని కార్మిక హక్కులను కాపాడేందుకు తెలంగాణ రాష్ట్రంలో బలమైన సంఘంగా టియుసిఐ ఈనెల 20న హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవిర్భవించబోతోంది దీనిని కార్మికులు అర్ధం చేసుకొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, రేసు బోసు, శేషయ్య, వేముల గురునాథం, పిల్లి మల్లేష్, బోళ్ల సీతారాములు, కొత్తపల్లి రఘు, బొల్లి రవి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాఘవ





**పాల్వంచ అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి,:** పాత పాల్వంచ కు చెందిన బిఆర్ఏస్ యువజన నాయకులు ఎండీ ఫరీద్ పెళ్లి వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ సతీ సమేతంగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు నూతన వస్త్రాలు బహుకరించి, షాదీ ముబారక్ శుభాకాంక్షలు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాఘవ సతీమణి బేబీ సరోజినీ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, కంచర్ల రామారావు, వాసుమల్ల గౌతమ్, సాయి, సమీర్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# పర్స వెంకటేశ్వరావుని సన్మానించిన మండల యువత





**అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 15 నవభూమి:** జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మండల యువత అభినందనలు తెలుపుతూ మంగళవారం ఘనంగా సన్మానించారు.

# కల్లోజు జయమ్మకు నివాళులు అర్పించిన డిపిఆర్ఓ

**కొత్తగూడెం అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి:** సీనియర్ జర్నలిస్టు కల్లోజు శ్రీనివాసరావు ని జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి అజ్గర్ హుస్సేన్ మంగళవారం హేమచంద్రాపురం లో పరామర్శించారు. ఆయన మాతృమూర్తి జయమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె చిత్ర పటానికి డి పి ఆర్ ఓ నివాళులర్పించారు.




# ప్రయాణికులకు చుక్కలు





**అశ్వారావుపేట-నవభూమి** : ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రయాణికులకు ఆర్టీసీ సంస్థ సోమవారం చుక్కలు చూపించింది. దసరా వేడుకలు, విద్యాసంస్థలకు సెలవులు ముగియడంతో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. వార ఆరంభం కావడం.. ఉద్యోగ, ఉపాధి నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు ఒక్కసారిగా బయలుదేరడం వంటి కారణాలతో ఆర్టీసీ బస్టాండ్లన్నీ ఉదయం నుంచే ప్రయాణికులతో కిటకిటలాడాయి. 'బస్సుల్లో సీట్లు లభించడం సంగతి దేవుడెరుగు.. కనీసం నిలబడి ప్రయాణించేందుకు చోటు దొరికినా చాలు..' అనుకుంటూ ప్రయాణికులు అగచాట్లు పడడం సోమవారం నాటి రద్దీకి నిదర్శనం. బతుకమ్మ, దసరా పండుగల కోసం పది, పదిహేను రోజుల క్రితమే వసతి గృహాల నుంచి ఇళ్లకు వచ్చిన విద్యార్థులు.. మంగళవారం నుంచి విద్యాసంస్థలు ప్రారంభం కానుండడంతో సోమవారం తిరుగు ప్రయాణమయ్యారు. మళ్లీ సరంజామా అంతా మోసుకుంటూ వారిని హాస్టళ్ల వద్ద దింపేందుకు తల్లిదండ్రులు కూడా తోడు రావడంతో ప్రయాణికుల సంఖ్య పెరిగింది. పండుగ వేడుకలను కుటుంబ సభ్యులతో గడిపేందుకు సొంతూళ్లకు వచ్చిన దూర ప్రాంతాల ఉద్యోగులు, కార్మికులు కూడా తిరిగి తమ పని ప్రదేశాలైన పట్టణాలు, నగరాలకు వెళ్లేందుకు సోమవారమే ప్రయాణమయ్యారు. పండుగలకు వచ్చిన బంధువులు కూడా ఇదే రోజున తిరిగి తమ సొంతూళ్లకు బయలుదేరడంతో రద్దీ ఒక్కసారిగా పెరిగింది. స్పెషల్ బస్సుల్లో 50 శాతం చార్జీ అదనందసరా పండుగ కోసం జిల్లాలోని అంతర్గత సర్వీసులను కుదించిన ఆర్టీసీ అధికారులు.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు అదనపు బస్సులను పెంచింది. దీంతో ఉమ్మడి జిల్లాలోని గ్రామాల నుంచి పట్టణాలకు, పట్టణాల నుంచి నగరాలకు రాకపోకలు సాగించే సర్వీసులు అమాంతం తగ్గాయి. 'స్పెషల్ బోర్డులు, స్పెషల్ సర్వీసు నెంబర్ల'తో హైదరాబాద్‌కు గణనీయమైన సంఖ్యలో బస్సులు నడిచాయి. దీంతో ఉమ్మడి జిల్లాలో పట్టణాల మధ్య రాకపోకల కోసం బస్సుల సంఖ్య అదేస్థాయిలో తగ్గడంతో ప్రయాణికులు అరిగోస పడ్డారు. స్పెషల్ బస్సుల పేరిట నడిపిన సర్వీసుల్లో 50 శాతం అదనపు చార్జీలను వసూలు చేశారు. ఉదాహరణకు.. రెండు పట్టణాల మధ్య మామూలు రోజుల్లో సాధారణ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రూ.100 చార్జీ అనుకుంటే సోమవారం నడిపిన ప్రత్యేక బస్సుల్లో 50 శాతం చార్జీ పెంచారు. అంటే మరో రూ.50 అదనంగా ప్రయాణికులపై భారం వేశారు. దీంతో అదే మార్గంలో మామూలు రోజుల్లో రూ.100గా ఉన్న చార్జీ సోమవారం నాటి ప్రత్యేక బస్సుల్లో రూ.150 చొప్పున చార్జీలు విధించారు. ఇక ఇదే బస్సుల్లో 'మహాలక్ష్మి' పథకం కింద మహిళా ప్రయాణికులను అనుమతించలేదు. ఒకవేళ మహిళలు బస్సు ఎక్కినా వారి వద్ద నుంచి స్పెషల్ చార్జీలో 50 శాతం వసూలు చేశారు. అంటే ప్రత్యేక సర్వీసులో విధించిన రూ.150లో 50 శాతం అంటే రూ.75 చొప్పున మహిళల వద్ద చార్జీలు తీసుకున్నారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో కొందరు మహిళలు 50 శాతం చెల్లించి టికెట్ తీసుకోగా.. మరికొందరు మహిళలు సాధారణ ఎక్స్‌ప్రెస్ బస్సు వచ్చేంత వరకూ ఎదురుచూస్తూనే ఉన్నారు. ఇక భద్రాచలం, మణుగూరు డిపోల నుంచి హైదరాబాద్‌కు నడిపిన ప్రత్యేక బస్సులకు స్టేజీలను అమాంతంగా కుదించారు. భద్రాచలం నుంచి బయలుదేరిన స్పెషల్ ఎక్స్‌ప్రెస్ బస్సులకు పాల్వంచ, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేటలో మాత్రమే స్టాప్‌లు ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలోని సుజాతనగర్, జూలూరుపాడు, ఏన్కూరు, తల్లాడ, వైరా, కొణిజర్ల స్టేజీల్లో స్టాపులు లేవంటూ చెప్పడంతో వారంతా ఆయా బస్సుల్లో ప్రయాణించలేకపోయారు.



# రైతులు సమగ్ర సస్యరక్షణలు పాటించాలి



**గార్ల, నవభూమి, అక్టోబర్ 15 :** పంటలకు సోకే తెగుళ్ళ నివారణకు రైతులంతా విధిగా సమగ్రమైన సస్యరక్షణ చర్యలు పాటించాలని మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అజ్మీరా శ్రీను నాయక్ రైతులకు సూచించారు. గార్ల మండలం పరిధిలోని ముత్తితండా కోట్యా నాయక్ తండాలో మంగళవారం రైతులు సాగు చేస్తున్న మిర్చి, పత్తి పంటల క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్చి, పత్తి పంటలకు సోకుతున్న ముడత, నల్లి తెగుళ్ళ నివారణకు వ్యవసాయ శాఖాధికారులు సూచించే క్రిమిసంహారక మందులను పిచికారి చేయాలని, వీటిని తగిన మోతాదులో వాడాలని కోరారు. కాంప్లెక్స్ ఎరువులను అతిగా వాడటం వల్ల పంట దిగుబడి తగ్గిపోతుందని సూచించారు. రైతులంతా విధిగా వ్యవసాయ శాఖాధికారుల సలహాలు, సూచనలు పాటించి పంటలను సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు, ఏఈఓ పూజిత, తదితరులు పాల్గొన్నారు.

# గార్లలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**గార్ల, నవభూమి, అక్టోబర్ 15 :** దివంగత భారత మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మంగళవారం గార్ల మండలం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. గార్ల లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, సీతంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, శంషాద్ బేగం, రాము, పృథ్వీ పాల్గొనగా సీతంపేట లో సీతంపేట మాజీ సర్పంచ్ లావణ్య, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# చిరుత తిరుగుతోంది ప్రజలు అప్రమత్తంగా వుండండి: సిఐ




**జూలూరుపాడు,అక్టోబర్ 15 (నవభూమి ప్రతినిధి) :** జూలూరుపాడు,ఏనుకూరు మండలాల సరిహద్దు అటవీ ప్రాంతం మున్యా తండా గ్రామ పరిసర ప్రాంతాల్లో చిరుతపులి సంచరించుచున్నదని అటవీశాఖ అధికారులు ధ్రువీకరిస్తున్నారు .కావున ప్రజలు,రైతులు ఆ పరిసర ప్రాంతాలలో ఒంటరిగా బయటకు రావడం,రాత్రి వేళల్లో ఒంటరిగా పొలాల వద్దకు వెళ్ళటం ప్రమాదకరమని జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మంగళ వారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.పగటివేళ ఒంటరిగా కాకుండ బృందంగా,జట్టుగా పొలాల లో సంచరించాలని, ఒక వేళ ఎవరి కంటనైన పడితే దానికి హాని తలపెట్టకుండా జాగరూకతతో వ్యవహరించి తప్పించుకోవాలని వెంటనే అటవీ, పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని తెలియజేస్తున్నారు.

# ఇసుక లారీలతో పెను ప్రమాదంలో ఇంకా ఎన్ని ప్రాణాలు పోవాలో..

## మొన్న భద్రాచలంలో ఈరోజు చర్లలో ప్రాణాలు పోతున్న పట్టించుకోని అధికారులు



**చర్ల అక్టోబర్ 15 నవభూమి ప్రతినిది,:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో నిద్రపోతున్న టిఎస్ఎండిసి, మైనింగ్, రవాణా శాఖ అధికారులు. రోడ్డుపై వాహనాల పార్కింగ్ ప్రయాణికులకు ఇక్కట్లు. ఇసుక మాఫియా పుణ్యమా అని అత్యధిక ఓవర్ లోడ్లతో ఇసుక లారీలు రాకెట్ వేగంతో దూసుకు వెళ్తుండడం, ప్రజల ప్రాణాలు తీస్తుండడం గత కొన్ని రోజుల నుంచి చూస్తున్నాం. మైనింగ్, టిఎస్ఎండిసి, రవాణా శాఖ ఇతర పర్యవేక్షించాల్సిన శాఖల అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డుపై ప్రయాణించే వారు ప్రాణాలు కోల్పోతున్నారు. రేగుబల్లి, చర్ల ఇసుక ర్యాంపు వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం, రహదారులు పూర్తిగా ధ్వంసం అవడం వలన అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న అధికారులు స్పందించి తక్షణమే అధిక లోడ్లతో వెళుతున్న లారీలపై కేసులు నమోదు చేసి, లారీలలో కెపాసిటీకి మించి ఇసుక వేస్తున్న ర్యాంపు లను సీజ్ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# సమాధులు కూల్చిన స్థలాన్ని సందర్శించిన

## ఏఐసీసీ వైస్ చైర్మన్ అనిల్ థామస్

**ఇల్లెందు టౌన్ అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి,:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో గల కొత్త బస్టాండ్ సమీపంలో గత కొద్ది రోజుల క్రితం సమాధులను కొందరు వ్యక్తులు కూల్చడం జరిగింది. మంగళవారం సమాధుల గురించిన స్థలాన్ని పరిశీలనకు ఏఐసీసీ వైస్ చైర్మన్ అనిల్ థామస్ వారి బృందం ఘటన స్థలానికి వెళ్లి చూడగా అక్కడ కొంతమంది స్థలం చెట్టు కాంపౌండ్ నిర్మిస్తున్నట్టు గుర్తించి నిర్మాణాన్ని ఆపవలసిందిగా స్థానిక ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్ సీఐ కి ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగింది. అనిల్ థామస్ మాట్లాడుతూ క్రైస్తవులకు పవిత్ర స్థలమైన సమాధుల స్థలాన్ని కూల్చడం అనేది దుర్మార్గమైన చర్య, ఇలాంటి విధానాలకు పాల్పడిన వారికి పై కఠిన చర్యలు తీసుకోవాలి అదే కాకుండా ఎలాంటి పర్మిషన్ లేకుండా ఫెన్సింగ్ నిర్మాణం చేయటం అనేది మతాల మధ్య మధ్య చిచ్చు పెట్టడం గా పరిగణించాల్సిన అవసరం ఉంది కాబట్టి తక్షణమే వారి పైన చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపు మల్రెడ్డి పిసిసి వైస్ ప్రెసిడెంట్, బంధనాథం ఆరోగ్యం, కాకుమాను సునీల్ కౌన్సిలర్ తురక ఏంజెల్, ఆర్ సి ఎం చర్చ్ ఫాదర్ దుంపల బాలస్వామి, సుధాకర్, సంఘ పెద్దలు క్లింట్రోచ్, నాతరి మత్తయి, పుష్ప రాజ్, బాలస్వామి, రాపాల్, కందుల జాన్, ఆగ్నేశమ్మ, మరియమ్మ సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు



# బాణసంచా దుకాణాలకు తప్పనిసరిగాఅనుమతులు ఉండాలి... ఎస్సై



**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 15 :** మండలంలో బాణసంచా దుకాణాలు పెట్టు కోదలచిన వ్యాపారులు తప్పనిసరిగా పోలీసులకు దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ అన్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు బాణసంచా దుకాణ లైసెన్సు కొరకు అక్టోబర్ 25 తేది సాయంత్రం లోపు పోలీస్ కమిషనర్ కార్యాలయానికి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని, అనుమతి పొందాలని ఎస్సై వెంకటేష్ ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు.పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు,టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ధరఖాస్తుతో పాటు ఏఈ-5 ఫామ్,సెల్ఫ్ అఫిడవిట్,చలానా రిసీప్ట్,. ఆధార్ కార్డ్,ఫోటో జత పరచి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అందజేసి అనుమతి పొందాలి అన్నారు.అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా,అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.దీపావళి సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయ దారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# వినతుల పరిష్కారానికి చొరవ చూపండి..

**మామిళ్లగూడెం-నవభూమి :** ప్రజావాణిలో బాధితులు సమర్పించిన వినతుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని ఖమ్మం అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. టేకులపల్లి ప్రాంతానికి చెందిన శారద, ఖమ్మం నగరానికి చెందిన పి.దేవకరుణ, సత్తుపల్లి మండలం కాకర్లపల్లికి చెందిన జొన్నలగడ్డ రాములు తమ తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. అనంతరం పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు, బయోమెట్రిక్ హాజరు, పాలనాపరమైన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులలో శాఖల వారీగా పెండింగ్ ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని, డివిజన్ స్థాయి వాటిని డివిజన్లకు, మండల స్థాయి వాటిని మండలాలకు పంపించాలని సూచించారు. మండల ప్రత్యేకాధికారులు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరు తక్కువగా ఉన్నదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి శాఖ అధికారి వారి పరిధిలోని సిబ్బంది హాజరును రోజువారీగా పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, డీఆర్‌డీవో సన్యాసయ్య, డీఆర్వో రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

